## పటిష్ఠంగా ఎన్నికల

# కోడ్ అమలు



మాట్లాడుతున్న సీపీ తరుణ్ జోషి

- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
- అవాంఛనీయ ఘటనలు జగరకుండా పటిష్ఠమై భద్రతా చర్యలు
- ఎన్నికల కమిషన్ నిబంధనలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలి
- పరిమితికి మించి నగదును తీసుకెళ్లొద్దు
- డీసీపీలు, ఏసీపీలు, సిబ్బందికి రాచకొండ సీపీ తరుణ్‌జోషీ సూచనలు

సిటీబ్యూరో, ప్రభన్యూస్ :

పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్నికల కోడ్‌ను పక్కాగా అమలు చేసేలా.. రాచకొండ పోలీసులు ప్రణాళికతో ముందుకెళ్తున్నారు. ఎన్నికల నిబంధనలను ఎవరు ఉల్లంఘించినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీచేస్తున్నారు. ఎన్నికల నిర్వహణ ప్రశాంతంగా సాగేలా పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకుంటున్నారు. అధికారులు సైతం నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకునేలా రెడీ అవుతున్నారు. ఈమేరకు రాచకొండ కమిషనరేట్ పరిధిలోని డీసీపీలు, అదనపు డీసీపీలు, ఏసీపీలు, ఎస్ఐలు, ఫ్లైయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వైలెన్స్ టీం, ఇతర సిబ్బందికి ఎన్నికల నిబంధనలపై ఆన్‌లైన్ ద్వారా శిక్షణ కార్యక్రమాన్ని కమిషనర్ తరుణ్ జోషి నిర్వహించారు.

లోక్ సభ ఎన్నికలను పురస్క రించుకొని నామినేషన్ల కోసం నోటి ఫికేషన్ విడుదల కావడంతో క్షేత్ర స్థాయిలో చేపట్టవలసిన భద్రతా ఏర్పాట్లు, వివిధ రకాల అనుమ తులు, కేసుల నమోదులో, సెక్షన్ల అమలు తీరులో తీసుకోవలసిన చట్ట పరమైన జాగ్రత్తల గురించి రాచకొండ సిబ్బందికి రాచకొండ సీపీ తరుణ్ జోషి అవగాహన కల్పించారు. ఎన్నికల ప్రక్రియ ము గిసే వరకు పాటించవలసిన నిబంధనలపై, సిబ్బందికి పూర్తి అవగా హన కల్పించారు. శిక్షణ కార్యక్రమ ంలో ఎన్నికల ప్రక్రియలో జరిగే వాహన తనిఖీల్లో భాగంగా తీసుకోవలసిన చట్ట పరమైన జాగ్రత్తలు, వివిధ నేరాల మీద నమోదు చేయవలసిన కేసులకు సంబంధించిన పలు సెక్షన్ల మీద సంపూర్ణ అవగాహన కల్పించారు.

**ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వహించాలి : తరుణ్ జోషి**

ఎన్నికల ప్రక్రియలో నిబంధనలు పాటించని వారిపై సరైన సెక్షన్ల ప్రకారం కేసులు నమోదు చేయాలని, ఎఫ్ఐఆర్ నమోదులో విచారణలో ఎటువంటి అలసత్వం, పక్షపాతం ప్రదర్శించకూడదని కమిషనర్ తరుణ్ జోషి హెచ్చరించారు. అక్రమంగా తరలిస్తున్న డబ్బును పట్టుకోవడానికి పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలని సూచించారు. సరైన వివరాలు లేకుండా తరలిస్తున్న పరిమితికి మించిన అక్రమ నగదును ఎక్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ సమక్షంలో సీజ్‌చేయాలని సూచించారు. 50వేల పరిమితికి మించి తరలిస్తున్న అక్రమ నగదును ఎన్నికలనిబంధనల ప్రకారం సీజ్‌చేసి, సదరు వ్యక్తుల వివరాలు నమోదు చేయాలని అధికారులకు సూచించారు. నగదు మాత్రమేకాక ఎన్నికల్లో లబ్ధిపొందాలనే ఉద్దేశంతో తరలిస్తున్న సరైన వివరాలు లేని ఇతర బహుమతులు, చీరలు, క్రికెట్ కిట్ల వంటి ఆట వస్తువులను సీజ్‌చేయాలని ఆదేశించారు. ఫ్లైయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వైలెన్స్ టీంలు విధుల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వ అనుమతితో ఆయుధాలను కలిగి ఉన్నవారి నుండి సదరు ఆయుధాలను స్వాధీనం చేసుకుని ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు పోలీసు స్టేషన్ స్వాధీనంలో ఉంచాలని సూచించారు. క్రీడా పోటీల వంటి ప్రత్యేక కారణాలతో ఆయు ధాలను తమ వద్ద ఉంచుకునే అవస రం ఉన్న వారు క ూడా పోలీసు అను మతి తీసుకోవాలని స్పష్టం చేశారు. వివిధ వర్గాలకు ఎన్నికల ర్యాలీలకు అనుమతించే విషయంలో నిబంధన లు ఖచ్చితంగా పాటించేలా చూడాలన్నారు. ఈసమావేశంలో డీసీపీ సైబర్ క్రైమ్ చంద్రమోహన్, ఎస్బీ డీసీపీ కరుణాకర్, ఎలక్షన్ సెల్ అడిషనల్ డీసీపీ శ్రీనివాస్, ఎస్బీ ఏసీపీ శ్రీధర్ రెడ్డి, ఏసీపీ నరేందర్ గౌడ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# లోక్ సభ ఎన్నికలకు పటిష్ఠ భద్రత ఏర్పాట్లు

▫ రాచకొండ సీపీ తరుణ్ జోషి

**మల్కాజిగిరి, ముద్ర**: అధికారులు ఎన్నికల కమీషన్ నిబంధనలకు అనుగుణంగా పనిచేయాలని, పరిమితికి మించిన అక్రమ నగదు తరలిస్తే తక్షణమే సీజ్ చేయాలని రాచకొండ సీపీ తరుణ్ జోషి అధికారులను ఆదేశించారు.



రాచకొండ డీసీపీలు, అదనపు డీసీపీలు, ఏసీపీలు, ఎస్ఐలు, ఫ్లైయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వెలెన్స్ టీం మరియు ఇతర సిబ్బందికి ఎన్నికల నిబంధనల మీద ఆన్లైన్ ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.త్వరలో జరగనున్న లోక్ సభ ఎన్నికలను పురస్కరించుకొని నామినేషన్ల కోసం నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో క్షేత్రస్థాయిలో చేపట్టవలసిన భద్రత ఏర్పాట్లు, వివిధ రకాల అనుమతులు, కేసుల నమోదులో, సెక్షన్ల అమలు తీరులో తీసుకోవలసిన చట్ట పరమైన జాగ్రత్తల గురించి అన్ని స్థాయిల రాచకొండ సిబ్బందికి శుక్రవారం రాచకొండ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి అవగాహన కల్పించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు పాటించవలసిన నిబంధనల మీద సిబ్బందికి గల పరిజ్ఞానాన్ని పరీక్షించడంతో పాటు ఎన్నికల నిబంధనల న్యాయ నిపుణులు రాములు ద్వారా ఎన్నికలకు సంబంధించిన అన్ని నిబంధనలు, చట్టాల మీద సిబ్బందికి పూర్తి అవగాహన కల్పించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎన్నికల ప్రక్రియలో జరిగే వాహన

మైన జాగ్రత్తలు మరియు వివిధ నేరాల మీద నమోదు చేయవలసిన కేసులకు సంబంధించిన పలు సెక్షన్ల మీద సంపూర్ణ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియలో నిబంధనలు పాటించని వారి మీద సంబంధిత సెక్షన్ల ప్రకారం కేసులు నమోదు చేయాలని, ఎఫ్ఐఆర్ నమోదులో మరియు విచారణలో ఎటువంటి అలసత్వం, పక్షపాతం ప్రదర్శించకూడదని హెచ్చరించారు. అక్రమంగా తరలిస్తున్న డబ్బును పట్టుకోవడానికి పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలని సూచించారు. సరైన వివరాలు లేకుండా తరలిస్తున్న పరిమితికి మించిన అక్రమ నగదును ఎక్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ సమక్షంలో సీజ్ చేయాలని సూచించారు. యాభై వేల పరిమితికి మించి తరలిస్తున్న అక్రమ నగదును ఎన్నికల నిబంధనల ప్రకారం సీజ్ చేసి, సదరు వ్యక్తుల వివరాలు నమోదు చేయాలని అధికారులకు సూచించారు. నగదు మాత్రమే కాక ఎన్నిక

సరైన వివరాలు లేని ఇతర బహుమతులు, చీరలు, క్రికెట్ కిట్ల వంటి ఆట వస్తువులను సీజ్ చేయాలని ఆదేశించారు. ఫ్లైయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వెలెన్స్ టీం లు విధుల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వ అనుమతి కలిగిన ఆయుధాలను కలిగి ఉన్న వారి నుండి సదరు ఆయుధాలను స్వాధీనం చేసుకుని ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు పోలీసు స్టేషన్ స్వాధీనంలో ఉంచాలని సూచించారు. క్రీడా పోటీల వంటి ప్రత్యేక కారణాలతో ఆయుధాలను తమ వద్ద ఉంచుకునే అవసరం ఉన్న వారు కూడా పోలీసు అనుమతి తీసుకోవాలని స్పష్టం చేశారు. వివిధ వర్గాలకు ఎన్నికల ర్యాలీలకు అనుమతించే విషయంలో నిబంధనలు ఖచ్చితంగా పాటించేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో డీసీపీ సైబర్ క్రైమ్ చంద్ర మోహన్, ఎస్బి డీసీపీ కరుణాకర్ , ఎలక్షన్ సెల్ అడిషనల్ డీసీపీ శ్రీనివాస్, ఎస్బి ఏసిపి శ్రీధర్ రెడ్డి, ఏసిపి నరేందర్ గౌడ్, ఇతర అధి

# ఎన్నికల కమిషన్ నిబంధనలు అమలు చేస్తాం: సీపీ



**మాట్లాడుతున్న సీపీ తరుణ్‌జోషి, పక్కన న్యాయ నిపుణులు రాములు**

**నేరేడ్‌మెట్:** లోక్‌సభ ఎన్నికల నిర్వహణలో భాగంగా కేంద్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన నియమ నిబంధనలు తప్పకుండా అమలు చేస్తామని రాచకొండ సీపీ తరుణ్‌జోషి స్పష్టం చేశారు. ఎన్నికల నిబంధనలపై అంతర్జాలం వేదికగా డీసీపీలు, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, ఎస్‌ఐలు, ఫ్లైయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేలెన్స్ టీం, ఇతర సిబ్బందికి ఆన్‌లైన్‌లో గురువారం సీపీ కార్యాలయం నుంచి శిక్షణ ఏర్పాటు చేశారు. ఇందులో న్యాయ నిపుణులు రాములుతో కలిసి సీపీ పాల్గొన్నారు. ఎన్నికల నేపథ్యంలో క్షేత్రస్థాయిలో చేపట్టవలసిన భద్రత, వివిధ రకాల అనుమతులు, కేసుల నమోదు, సెక్షన్ల అమలు తదితర విషయాలపై తీసుకోవాల్సిన చట్టపరమైన చర్యల గురించి సీపీ అవగాహన కల్పించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ముందుగా సిబ్బంది పరిజ్ఞానాన్ని పరీక్షించారు. అనంతరం వారికి పలు సూచనలు, సలహాలు చేశారు. ఎన్నికల సమయంలో నిబంధనలు పాటించని పార్టీలకు సంబంధించిన వ్యక్తులపై కేసులు నమోదు చేసి, చర్యలు తీసుకునే సమయంలో పక్షపాతం వహించొద్దని హెచ్చరించారు. ఆధారాలు లేకుండా డబ్బులు తరలిస్తున్న వారిపై నిఘా పెట్టి, పరిమితికి మించి లభిస్తే ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ సమక్షంలో సీజ్ చేయాలన్నారు. ఎన్నికల్లో లబ్ధి పొందడానికి పార్టీలు పంపిణీ చేసే బహుమతులపై నిఘా పెట్టాలని కోరారు. సైబర్ క్రైం డీసీపీ చంద్రమోహన్, ఎస్బీ డీసీపీ కరుణాకర్, ఎలక్షన్ సెల్ అదనపు డీసీపీ శ్రీనివాస్, ఎస్బీ ఏసీపీ శ్రీధర్‌రెడ్డి, ఏసీపీ నరేందర్‌గౌడ్ పాల్గొన్నారు.



# ఎన్నికల సిబ్బందికి సీపీ అవగాహన

సిటీబ్యూరో, మార్చి 21 (నమస్తే తెలంగాణ) : లోక్‌సభ ఎన్నికల సందర్భంగా క్షేత్ర స్థాయిలో తీసుకోవాల్సిన భద్రత ఏర్పాట్లు, కేసుల నమోదు, సెక్షన్ల అమలు, చట్టపరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిబ్బందికి రాచకొండ సీపీ తరుణ్ జోషి అవగాహన కల్పించారు. ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు పాటించాల్సిన నియమ నిబంధనలు న్యాయ నిపుణులు రాములు సిబ్బందికి వివరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ఎఫ్ఐఆర్ నమోదు, విచారణలో ఎలాంటి అలసత్వం, పక్షపాతం వహించకుండా సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. పరిమితికి మించిన అక్రమ నగదును ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ సమక్షంలో సీజ్ చేయాలని సూచించారు. నగదుతో పాటు ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే సామగ్రిని అక్రమంగా తరలిస్తే పట్టుకోవాలని, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రభుత్వ అనుమతి కలిగి ఉన్న ఆయుధాలను స్వాధీనం చేసుకొని ఎన్నికల ప్రక్రియ పూర్తయిన తరువాత తిరిగి అప్పగించాలని సూచించారు. ఈ సమావేశంలో డీసీపీ చంద్రమోహన్, కరుణాకర్, అదనపు డీసీపీలు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.